## జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు భూసేకరణ, నిర్మాణ పనులను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూలై 1 :** జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక భద్దంగా త్వరితగతన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ రహదారులకు, రైల్వే ప్రాజెక్ట్ పనులు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, నిర్మాణ పురోగతి పనులపై జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, చెన్నై నేషనల్ హైవే పిడిలు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, తిరుపతి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి ఆర్డీఓలు, రామ్మోహన్, కిరణ్మయి, భానుప్రకాష్ రెడ్డి సంబంధిత మండలాల తాసిల్దార్లు తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, రైల్వే ప్రాజెక్ట్స్ పనులు పురోగతిలో ఉన్న రేణిగుంట, పూడి, గూడూరు, రేణిగుంట, పాకాల, తిరుపతి టౌన్ సంబంధించిన రైల్వే ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. నడికుడి శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు పనులకు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని తెలిపారు. ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, తిరుపతి బైపాస్ వేగవంతం చేయాలని, రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.




## పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూలై 1 :** పీఎం సూర్య ఘర్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని.. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముక్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు వందమంది దరఖాస్తుదారులకు స్టేట్ బ్యాంకు వారు మంజూరు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం లబ్ధిదారులతో కలిసి ఎస్బిఐ అధికారులు స్థానిక కలెక్టరేట్లోని ఛాంబర్లో కలెక్టర్ రాజకుమారి గణియాను కలిశారు. ఇందుకు సంబంధించిన బ్యాంకు మంజూరు ఉత్తర్వులను లబ్ధిదారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ క్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు.. నంద్యాల మండలం పాండురంగాపురం, డోన్ మండలం గోసానిపల్లి రెండు గ్రామాలను సౌర విద్యుత్ గ్రామాలుగా చేయడానికి ఎస్బిఐ వారు రుణాలను మంజూరు చేసిన విషయాన్ని కలెక్టర్కు వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులను, లబ్ధిదారులను కలెక్టర్ అభినందించారు. ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా బ్యాంకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఆర్ఎం వెంకట సూర్య ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ శేషు, ఎల్డిఎం రవీంద్ర కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్.. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్


**కుప్పం, పెన్ పవర్ జూలై 1 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై నెల,2, 3 తేదీలలో కుప్పం నియోజకవర్గంలో పలుఅభివృద్ధికార్యక్రమాలలో ముఖ్యమంత్రి పాల్గొంటారు వారి కార్యక్రమాలను విజయవంతం చేయాలని, ఎక్కడ ఎలాంటి పొరబాట్లు జరగకుండా కార్యక్రమాలను జాగ్రత్తగా మీ విధులు నిర్వర్తించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు మంగళవారం కడ పిడి కార్యాలయం లో ముఖ్యమంత్రి పర్యటన ముందస్తు ఏర్పాట్ల పై జిల్లా ఎస్ పి మణికంఠ చందోలు, జే సి జి. విద్యాధరితో కలసి సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఎక్కడ కూడా ఎలాంటి తప్పులు జరగకుండా సంబంధిత అధికారులు విధులు సక్రంగా నిర్వహించాలని తెలిపారు. బహిరంగ సభ నందు వచ్చిన ప్రజలకు త్రాగునీరు, వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించి హెలిప్యాడ్, బహిరంగ సభ, కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, ఇంటింటి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. జూలై నెల రెండో తేదీన బహిరంగ సభలో పాల్గొంటారు.పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. కొత్తగా మంజూరైన పించన్లు పంపిణీ చేస్తారు. వివిధ శాఖల ద్వారా వివిధ పథకాల కోసం బ్యాంకులు మంజూరు చేసిన సబ్సిడీ రుణాలకు సబంధించిన చెక్కులు పంపిణీ చేస్తారు. ఏస్ ఇండస్ట్రీస్, ఈ రాయిస్, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనే కంపెనీలతో కడా తరపున ఎంవోయూలు కుదుర్చుకుంటారు. వీటిలో ఏస్ ఇండస్ట్రీస్ అనేది పాల ద్వారా మెడిసన్కు సంబంధించిన ఉత్పత్తుల కంపెనీ కాగా, ఎస్వీఎఫ్ సోయా బీన్స్ అనేది సోయా గింజల ద్వారా ఆహార ఉత్పత్తుల కంపెనీ. ఇక ఈ రాయిస్ కంపెనీ ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి కంపెనీ. ఈ కంపెనీ ద్వారా 10 ఎలక్ట్రిక్ ఆటోలను ముఖ్యమంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ప్రత్యేక ప్రతిభావంతులకు ట్రై సైకిళ్లు, సబ్సిడీ మీద అందిస్తున్న ఎలక్ట్రిక్ సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. ఎస్ పి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటించనున్న హెలిప్యాడ్, తుంశీ ఏ పి మోడెల్ స్కూల్, తదితర ప్రాంతాలలో పటిష్ఠ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఇంటింటి సర్వేలో మంచి ఫ్లడ్ లైట్స్ , పటిష్టమైన భారీ కేడ్లు ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరుడు

**తిరుమల పెన్ పవర్ జూలై 1 :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జూలై 01వ తేదీ హనుమంత వాహనంపై శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను ఆశీర్వదించారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 11 నుండి







12 గంటల వరకు ఆలయ ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. సాయంత్రం 5 నుండి 6 గంటల వరకు ఊంజల్ సేవ చేపట్టారు. రాత్రి 7 గంటలకు హనుమంత వాహనంపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా జూలై 02న బుధవారం గరుడ వాహనంపై స్వామివారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. జూలై 03న పార్వేట ఉత్సవం జూలై 03వ తేదీన గురువారం ఉదయం 07-11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11.00- 02.00 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, అధికారులు పాల్గొన్నారు.



## స్టీరింగ్ అదుపుతప్పితే ఆక్సిడెంట్లే...

**కడప పెన్ పవర్ జూలై 01 :** కడప నగరం మూడవ డివిజన్ శ్రీరాంనగర్ సమీపంలోని సెంట్రల్ జైల్ దగ్గర నిత్యం వాహనాల రద్దీగా అందులో జైలు, కేటీఆర్ పెట్రోల్ పంప్, రాజీవ్ గృహకల్ప, వైయస్సార్ పోలీస్ కాలనీ, నాలుగు రోడ్ల కూడలి వద్ద అనేకమార్లు విన్నవించుకున్న రోడ్లమీద గుంతలు.. శాశ్వత పరిష్కారం చేయలేకున్నారు. ఇప్పటికైనా రహదారుల శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని రోడ్లు గుంతల మయం కాకుండా ప్రమాదాలు జరగకుండా చూడగలుగుతారని కాలనీవాసులు ఎదురుచూస్తున్నారు.



### వైవీయూ ఎల్ఎల్బీ మొదటి సెమిస్టర్ పరీక్షలు..

## తనిఖీ చేసిన రిజిస్ట్రార్, సి ఈ




**కడప పెన్ పవర్ జులై 1 :** యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధలా కళాశాలల విద్యార్థులకు ఎల్ఎల్బీ మొదటి సెమిస్టర్ పరీక్షలు మంగళవారం వైవీయూలో ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ భవనంలో ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలను కులసచివులు ఆచార్య పి పద్మ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఆచార్య కె. ఎస్ వి కృష్ణారావు తో కలసి తనిఖీ చేశారు. పలువురి విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. పరీక్షల అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ ముని కుమారి మాట్లాడుతూ 684 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని 99 గైర్హాజరయ్యారని తెలిపారు. నిర్వహణకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని వివరించారు. ఈ పరీక్షలు ఈనెల తొమ్మిదో తేదీ వరకు కొనసాగుతాయన్నారు. పరీక్ష కేంద్రం అబ్జర్వర్ డా.వి.రామకృష్ణ కేంద్రాన్ని పరిశీలించారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పి.చంద్రమౌళి పాల్గొన్నారు.

### మాచుపల్లి పెన్నా నదిపై

## వంతెన నిర్మాణం నీళ్ల మూటలేనా..!

**సిద్ధవటం పెన్ పవర్ జూలై 1 :** సిద్ధవటం మండలం మాచు పల్లె- ఖాదర్ బంగ్లా, మార్గంలోని కడప పోరుమామిళ్ల,రహదారి, పెన్నా నదిపై అలుగు వారిది నిర్మాణం కోసం 1988, జూలై, 6 న, అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శంకుస్థాపన చేశారు 1990లో కోటి రూపాయల వ్యవధితో పెన్నా పై, వారధి నిర్మాణ పనులు ప్రారంభించారు, మాచుపల్లి వైపున పెన్నా నదిలో కొంతవరకు పునాదులు కూడా తవ్వారు, పనులు ప్రాథమిక దిశలో ఉండగా అకస్మాత్తుగా పెన్నా నదికి వరద వచ్చి నిర్మాణ సామాగ్రి కొట్టుకొని పోయింది అనంతరం పనులు ముందుకు సాగక ఆ పనులు రద్దు అయ్యాయి. 2009 జనవరి 24న సిద్ధవటం సమీపంలో పెన్నా నదిపై నిర్మించిన వంతెన ప్రారంభోత్సవానికి విచ్చేసిన అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రూ,16, కోట్లతో వంతెన నిర్మిస్తామని నిండు బహిరంగ సభలో ప్రజలకు హామీ ఇచ్చారు. అప్పటినుండి నేటి వరకు నిధులు మంజూరు కాలేదు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకై నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ మాచుపల్లి గ్రామంలో 2023, జూన్, 6 తేదీ న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మాచు పల్లె పెన్నా నదిపై వంతెన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న ఇంతవరకు హామీ అమలు కాలేదని మండల ప్రజలు నిరాశతో ఉన్నారు . గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా వాసిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ కొరకు ఎటువంటి హామీ ఇవ్వలేదని బ్రిడ్జి నిర్మాణపు పనులు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని పలువురు తెలియజేశారు.



## పింఛన్లు ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జులై 1 :** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం లక్ష్యంగా... ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను అర్హులైన లబ్ధిదారులకు ఉదయాన్నే సచివాలయం సిబ్బంది ద్వారా వారి ఇంటి వద్దకు వెళ్ళి క్రమం తప్పకుండా పింఛన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం తిరుపతి రూరల్ ఓటేరు పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని తనిఖీ చేసి పలువురు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ జిల్లాలో సచివాలయ సిబ్బంది ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లాలో జూన్ నెలకు సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను 2,59, 732 మంది ఫించన్ దారులకు సుమారు 111.45 కోట్ల రూపాయలు పంపిణీ

తరువాయి 5లో..

## "బద్వేలు సబ్ జైలుల లీగల్ ఎయిడ్ క్లినిక్స్ విజిట్:"



**కడప పెన్ పవర్ జూలై 1 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా, గౌరవ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప. డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు గౌరవ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప శ్రీ ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ లను విజిట్ చేయడం జరిగినది. రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ జైల్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు, జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు, ఉచిత న్యాయ సహాయమును సద్వినియోగం చేసుకోవాలి అన్నారు, తగు సూచనలను సలహాలను ఇవ్వడం జరిగినది. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 పై ప్రచారం నిర్వహించడం జరిగినది. ఏవైనా సమస్యలుంటే రాజంపేట మండల న్యాయ సమితిని, బద్వేలు మండల న్యాయ సేవా సమితిని, మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడపను సంప్రదించవచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైలుల సూపర్డెంట్ లు, ప్యానల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటరీలు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్





**కడప పెన్ పవర్ జూలై 1 :** డాక్టర్ సి.యామిని, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు గౌరవ ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-మరియు-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు కడప కోర్టు ఆవరణలో గల న్యాయ సేవా సదన్ నందు ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ మీటింగ్ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 05-07-2025 వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ జిల్లా మరియు అన్నమయ్య జిల్లా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసులు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కి శుభాకాంక్షలు

డాక్టర్ ఐ.శివా నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం



**కడప పెన్ పవర్ జూలై 01 :** ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్ర బీజేపీ అధ్యక్షులుగా ఎన్నికైన పీవీన్ మాధవ్‌కి బీజేపీ నాయకులు, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర కోశాధికారి డాక్టర్. ఐ.శివా నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు విజయవాడ లో జరిగిన ఎన్నికలలో కేంద్రం ఆదేశించిన ఒక గొప్ప సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ మరియు బీజేపీ పార్టీ కి విధేయుడై యేన లేని సేవా కార్యక్రమాలు చేసి, పార్టీ కష్ట కాలంలో కూడా వెన్నుదన్నుగా ఉండి పని చేసిన కార్యకర్తకి అటువంటి పదవి లభించడం గర్వకారణం. బీజేపీ పార్టీ లో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం జరుగుతుంది అంటే ఇదే ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. కడప జిల్లా ఎర్రగుంట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒక దళిత వర్గానికి చేయడం, రాష్ట్రంలో అన్ని విధాలుగా అన్ని దళిత గిరిజన బహుజన సామాజిక మైనార్టీలకు పెద్ద పీట వేయడం ఒక బీజేపీ పార్టీ లోనే సాధ్యమాతుందని చెప్పారు. మోడీ కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి కి ఇప్పటికి వేల కోట్లు ఇచ్చింది. అదేవిధంగా నాలుగు రోడ్ల విస్తరణ కు ఆంధ్రప్రదేశ్ నుంచి నలుమూలల కు వెళ్లే అన్ని జిల్లాలాకు, రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులతో నియమిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ కి గుండె లాగా వున్న పోలవరం ప్రాజెక్ట్‌కి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ సహకారం లభించడం గర్వకారణం. కావున అటువంటి బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలో చాలా సంక్షేమ కార్యక్రమాలు పేదలకు బియ్యం, పీఎం కిసాన్,సోలార్, ఉపాధి హామీ 100 రోజుల కార్యక్రమం, తదితర చాలా గొప్ప కార్యక్రమాలు నరేంద్ర మోడీ నేతృత్వంలో నిర్వహించి పేద ప్రజలకు అండగా నిలిచిన అటువంటి ప్రభుత్వంకి బీజేపీ రథసారథులు ధన్యవాదములు తెలుపుతున్నాము.

## "జులై 9 దేశవ్యాప్త కార్మిక సమ్మె"కు వామపక్షాల సంపూర్ణ మద్దతు

### సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్



**కడప పెన్ పవర్ జులై 1 :** 2025 జూలై 1వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బాదుల్లా అధ్యక్షతన, జులై 9 దేశవ్యాప్త ఆల్ ట్రేడ్ యూనియన్ సమ్మెకు మద్దతుగా, కడప జిల్లాలోని ఏడు వామపక్ష పార్టీల కార్యచరణ సమావేశం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి, ఎన్.డి.ఏ. ప్రభుత్వం 2014 నుండి 11 సంవత్సరాలుగా దేశాన్ని పరిపాలిస్తుందని, దేశంలో నెలకొని ఉన్న సంకీర్ణ రాజకీయాల యుగాన్ని మతతత్వేకరిస్తున్నదని ఆరోపించారు. బిజెపి అనుసరిస్తున్న ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంఘిక విధానాలు, దేశ ప్రజలను, పేదలను పీడించేవిగా ఉన్నాయని తెలిపారు. భారత రాజ్యాంగ శాసనబద్ధ స్వేచ్ఛకు ఆటంకాలు సృష్టిస్తూ, భారత రాజ్యాంగ పీఠికలోని లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, కార్మికుల హక్కులు, పౌరుల హక్కులు మంట కలుపుతోందని విమర్శించారు. భారత సమ్మిళిత సంస్కృతిపై బలవంతంగా కేంద్రీకరణ, వాణిజీకరణ, మతతత్వీకరణలను రుద్దుతోందని ఈ విధానాలు దేశ సమైక్యత సమగ్రతలకు భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశ ప్రజల ఐక్యతకు ఆటంకం కలిగిస్తున్నాయని వీటిని కార్మిక వర్గం ప్రతిఘటించాలన్నారు. దేశవ్యాప్త జూలై 9 సార్వత్రిక సమ్మె సందర్భంగా వామపక్ష పార్టీలు ట్రేడ్ యూనియన్లకు బహటంగానే సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని, మానవ హక్కులను ఉల్లంఘిస్తున్న ప్రభుత్వాల వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిజం-లేనినిజం) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఓబయ్య., భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్-లేనినిస్టు) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి డబ్ల్యూ. రాము., ఆర్.ఎస్.పి. జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు., ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి జయవర్ధన్., ఆర్.ఎం.పి.ఐ. జిల్లా కార్యదర్శి రమణయ్య., సిపిఎం, సిపిఐ, సిపిఐ(ఎం.ఎల్)న్యూ డెమోక్రసీ, సిపిఐ (ఎం.ఎల్)లిబరేషన్, ఆర్.ఎస్.పి, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్.ఎం.పి.ఐ, వామపక్ష పార్టీల జిల్లా నాయకులు ఏ.రామ్మోహన్, కే.శ్రీనివాసులు రెడ్డి, బి..దస్తగిరి రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



**మైదుకూరు పెన్ పవర్ జూలై1 :** 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు విద్యారంగానికి అమూల్యమైన సేవలందించిన బుట్టగాండ్ల సుబ్బరాయుడు అర్థశాస్త్ర అధ్యాపకులు జూన్ 30, 2025న పదవీ విరమణ చేశారు. సుబ్బరాయుడు ఎస్‌బిఎస్‌యం డిగ్రీ కళాశాలలో లెక్చరర్‌గా, తరువాత ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోయిలకుంట్ల మరియు మైదుకూరులలో అర్థశాస్త్ర అధ్యాపకునిగా ఎందరో విద్యార్థులను మార్గనిర్దేశనం చేసి, మంచి పౌరులుగా తీర్చిదిద్దగలిగారు. ప్రిన్సిపాల్‌గా పనిచేసిన కాలంలో అనేకమంది అధ్యాపకులు మరియు బోధేతర సిబ్బంది నియామకాల్లో కీలక పాత్ర పోషించడంతో పాటు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, సుబ్బరాయుని బంధుమిత్రులు, టెన్త్ క్లాస్ స్నేహితులు, ఎస్.బి.ఎస్.వై.యం కళాశాల సహచర అధ్యాపకులు, కడప మహిళా పోలీస్ స్టేషన్ సీఐ ఇదురు భాషా పాల్గొని పూలమాలలు, శాలువా లతో ఘనంగా సన్మానించారు. బహుమతులు, బ్యాండు, బాణాసంచాతో వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం మేళతాళాల మధ్య తన ధర్మపత్ని స్వర్ణలత తో కలిసి కళాశాల నుండి ఊరేగింపుగా బంధుమిత్రులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. తర్వాత మైదుకూరు పట్టణంలోని పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సుబ్బరాయుడుకు ఘనంగా వీడ్కోలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ డాక్టర్స్ డే...





**కడప పెన్ పవర్ జూలై 01 :** ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు డాక్టర్స్ అందరికీ ఆఫీసులో పనిచేస్తున్న ఉద్యోగస్తులు గౌరవ సూచికంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు గారిని, అన్నమయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి గారు డాక్టర్ లక్ష్మీ నరసయ్య, డాక్టర్ ఉమామహేశ్వర్ కుమార్ జిల్లా Immunisation అధికారి గారిని, డాక్టర్ ఏ నాగ శశి భూషణ రెడ్డి NHMని, డాక్టర్ రవి బాబు జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రసీ అధికారి, వెంకట చంద్రారెడ్డి, డాక్టర్ రమేష్ గారిని, డాక్టర్ ప్రీతిని జిల్లా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని హెల్త్ ఎజుకేటర్స్ కి జీవో నెంబర్ 64 తేదీన 03.06.25 ప్రకారము వారి యొక్క హోదా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా హోదా మార్చారని డిఎంహెచ్వో నాగరాజు గారు హర్షం వ్యక్తం చేశారు ఇకనుంచి హెల్త్ ఎడ్యుకేటర్స్ అందరూ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్‌గా పిలవబడతారని తెలిపారు. డిపార్ట్మెంట్ లోని అన్ని క్యాడర్లు కలిసి సంయుక్తంగా ఆరోగ్య రంగాన్ని బలోపితం చేసి ప్రజలకు మంచి ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధి కారి డాక్టరు నాగరాజు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎపిడమాలాజిస్ట్ ఖాజామొహిద్దీన్, డెమో భారతి, డిప్యూటీ డెమో రమణమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్స్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మవరం విద్యా రంగం అభివృద్ధిలో బీసీ ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు



- ధర్మవరం ఇంచార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం, పెన్ పవర్ జూలై 01 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి చొరవ, దృష్టితో ధర్మవరం పట్టణానికి బీసీ విద్యార్థుల కోసం ప్రీ-మెట్రిక్ హాస్టల్ మంజూరు అయ్యింది. బీసీ వర్గానికి చెందిన విద్యార్థుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని ఈ హాస్టల్‌ను త్వరితగతిన ప్రారంభించేందుకు చర్యలు వేగవంతమయ్యాయి. ఈరోజు మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులతో కలిసి హాస్టల్ భవనం ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం హరీష్ బాబు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరానికే హాస్టల్ ప్రారంభించి విద్యార్థులను చేర్చుకోవాలని లక్ష్యంగా పనిచేస్తున్నాం. ముఖ్యంగా ధర్మవరం పట్టణానికి దూరంగా ఉన్న గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు ఇది ఎంతో అనుకూలంగా ఉండబోతోంది అని పేర్కొన్నారు. ఈ హాస్టల్ ద్వారా బీసీ విద్యార్థులకు నాణ్యమైన వసతి, భోజన సదుపాయాలు, మరియు చదువుకు అనుకూలమైన వాతావరణం కల్పించబడనుంది. ఇది విద్యారంగంలో సమానత్వాన్ని నెలకొల్పే దిశగా ముందడుగు కాగా, బీసీ వర్గాల విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన భూమికను అందించనుంది. బీజేపీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, విద్యా ప్రోత్సాహానికి కట్టుబడి పనిచేస్తోందని, ఈ హాస్టల్ మంజూరు దానికి నిదర్శనమని నేతలు హరీష్ బాబు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, ఆకులేటి వీరనారప్ప, సుబ్బారావు పేట పవన్ కుమార్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








తిరుమల ఆస్థాన మండపం ఘనంగా మరీచి మహర్షి జయంతి వేడుకలు.

## బ్రౌన్ గ్రంథాలయానికి పుస్తకాలు బహుకరణ



**కడప పెన్ పవర్ జూలై 1 :** హైదరాబాదు నగరానికి చెందిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ చీఫ్ సెక్రటరీ మోహన్ కందా ఐఏఎస్, గతంలో కడప కలెక్టర్‌గా పనిచేసి స్వర్గస్థులైన డా.పి.ఎల్.సంజీవరెడ్డి ఐఏఎస్ కుటుంబ సభ్యులు, రిటైర్డ్ తెలుగు రీడర్ డా.సిహెచ్. శివరామకృష్ణ శర్మ, ప్రముఖ రచయిత్రి శీలా సుభద్రాదేవి మంగళవారం తమ నివాస గృహాల్లో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథపాలకులు జి.హరిభూషణ రావు, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, బి.హరికృష్ణలకు మొత్తం 700 పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ వారు బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో ద తిరుమల టెంపుల్, అయోధ్య, 50 మోర్ క్రైమ్ స్టోరీస్, డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ రీకలెక్షన్స్ అండ్ రిఫ్లెక్షన్స్, ఎస్ ప్రైమ్ మినిస్టర్, రాజా రవివర్మ, శ్రీపరబ్రహ్మసూత్ర రామాయణం, వ్యాససాహితీ సంహిత, తెలుగు, తమిళ కవితలు : జాతీయ వాదం, ఒక చిత్రకారుడు : కొన్ని అవలోకనాలు, మసన చెన్నప్ప సమగ్ర సాహిత్యం, రాజమహేంద్రవరం చరిత్ర : సంస్కృతి, శిలాక్షరాలు, సాహిత్య సంకీర్తకుడు, శీలా సుభద్రాదేవి కవిత్వం, శీలా వీర్రాజు కలం చిత్రాలు, విభిన్న, నీడల దృశ్యం లాంటి పలు విలువైన ఇంగ్లీషు, తెలుగు గ్రంథాలున్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన మోహన్ కందా, డా.పి.ఎల్.సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు, డా.సిహెచ్. శివరామకృష్ణ శర్మ, శీలా సుభద్రాదేవిలను యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా.చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## బ్రౌన్ గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల బహూకరణ



**కడప పెన్ పవర్ జులై 1 :** ఒంటిమిట్టకు చెందిన వాల్‌మార్ట్ సీనియర్ మేనేజర్ గాదంశెట్టి సాయి 6వేల రూపాయల పోటీ పరీక్షల కొత్త పుస్తకాలను సోమవారం సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకటరమణ, ఎం.మౌనికలకు అందజేశారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి మాట్లాడుతూ గాదంశెట్టి సాయి బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో ప్రస్తుతం ఉద్యోగార్థులకు పనికివచ్చే ఇండియన్ పాలిటీ, ఎ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ మోడరన్ ఇండియా, యుపిఎస్‌సి సిఎస్‌ఇ డీకోడ్ ఎథిక్స్, ఏన్సియంట్ అండ్ మెడీవియల్ ఇండియా, ఇండియన్ ఆర్ట్ అండ్ కల్చర్, ఆంధ్రప్రదేశ్ చరిత్ర, ఇండియన్ ఎకానమీ, ఆక్స్‌ఫర్డ్ స్టూడెంట్ అట్లాస్ ఫర్ ఇండియా, 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఉన్న ఎన్‌సిఆర్‌టిఇ పుస్తకాలు, ఇంగ్లీష్ (ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ అనేవి ఉన్నాయన్నారు. గ్రంథాలయానికి పుస్తకాలను బహూకరించిన గాదంశెట్టి సాయిని యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పుత్తా పద్మ అభినందించారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా? భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా? చింతకుంట శివారెడ్డి, గ్రంథాలయ సహాయకులు ఎన్.రమేశ్ రావు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## చెన్నూరు మండల సమస్యలపై గళం...

ఎంపీపీ చీర్ల సురేష్ బాబు



**చెన్నూరు పెన్ పవర్, జూలై 1 :** చెన్నూరు మండలంలోని పలు సమస్యలపై మండల పరిషత్ అధ్యక్షుడు చీర్ల సురేష్ బాబు మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో గళం విప్పారు. చెన్నూరు కొత్త రోడ్డుపై ప్రయాణికులకు సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. అలాగే ఇటుకుల బట్టి వద్ద ఉన్న బడిఈడు బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. అనంతరం అధికారులు వారి శాఖలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నివేదికలను వివరించారు. ఎంపీడీవో, కిరణ్ మోహన్ రావు, తహసిల్దార్ సరస్వతి, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



**చెన్నూరు పెన్ పవర్ జులై 1 :** ప్రాణాలను నిలిపే వారే వైద్యులని, వైద్యులు ఎప్పుడు కూడా రోగుల జబ్బులను నయం చేసేందుకు, సేవ చేసేందుకు ముందుంటారని చెన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ సతీష్ అన్నారు. మంగళవారం చెన్నూరు సిహెచ్సిలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పింఛన్లు ప్రతి నెల లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ

**(3వ పేజీ తరువాయి)** చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇంటింటికి వెళ్లి పెన్షన్ లను అందజేస్తూ పెన్షన్లు అందిస్తున్న తీరును లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతినెల ఒకటవ తేదీన మీ ఇంటి వద్ద కు వచ్చి పెన్షన్ల పంపిణీ చేస్తున్నారా అని లబ్ధిదారులను అడిగారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఉదయాన్నే తమ ఇంటి వద్దకు వచ్చి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేస్తున్నారని ఫించన్లు తమకు ఆర్థికంగా భరోసా ఉందని కలెక్టర్ కు తెలిపారు. తిరుపతి రూరల్ ఓటేరు గ్రామ పంచాయితీ నందు మునెమ్మ వృద్ధాప్య పెన్షన్ రూ.4000, వితంతు పెన్షన్ కింద ఈశ్వరీ సుబ్రహ్మణ్యం రూ.4000 ను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందచేశారు. దేశంలో ఎక్కడా లేనంతగా పెంచిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పేదలకు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అందిస్తున్నారని కలెక్టర్ లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శోభన్ బాబు, ఎంపిడిఓ రామచంద్ర, సచివాలయం సిబ్బంది తదితర అధికారులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమంను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూలై 1 :** జిల్లాలో ఈనెల జూలై 1వ తేదీ నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభాగం వారి ఆదేశానుసారం 3 నెలలు జిల్లాలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో 774 గ్రామ పంచాయతీ లలో గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నామని, దీని యొక్క ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భీమా పథకాల గురించి అవగాహన కల్పిస్తూ సద్వినియోగం చేసుకునేలా ప్రతి ఒక్కరికి పథకం గురించి వివరిస్తూ లబ్ధి పొందేలా చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలను ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జె డి వై రి- కేవైసీ వంటి మరెన్నో కేంద్ర ప్రభుత్వం బీమా పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించే దిశగా కార్యక్రమం ముందుకు సాగనుందన్నారు. ప్రతి ఒక్కరికి అవగాహనతో పాటు అకౌంట్ ఓపెన్ చేయడం ఈ కేవైసీ వంటి ప్రక్రియలను కూడా చేపట్టాలని తెలిపారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం కు 18 నుండి 50 సంవత్సరాల వయస్సు కలిగి బ్యాంకు ఖాతా కలిగిన వారందరూ అర్హులని కావున ఈ వయసుగల వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కేవలం రూ.436 లతో రూ. 2 లక్షల వరకు జీవిత బీమా సౌకర్యం ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన ద్వారా లబ్ధిపొందవచ్చునని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కు 18 నుంచి 70 సంవత్సరాల వయస్సు కలిగి బ్యాంకు ఖాతా కలిగిన వారందరూ ఈ పథకానికి అర్హులని, కేవలం రూ. 20 తో రూ. 2 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కలదనీ అన్నారు. అటల్ పెన్షన్ యోజన ఈ పథకం 18 నుండి 40 సంవత్సరముల వయసు గలవారు అర్హులని వయసును బట్టి ప్రీమియం నిర్ధారించబడునని, 60 సంవత్సరములు పూర్తయిన తర్వాత నెలకు రూ.1000 నుండి రూ.5000 వరకు చెల్లించబడునని అన్నారు. పిఎం జెడివై రీ- కె వై సి పీఎం జేడీవై పొదుపు ఖాతాలు 10 సంవత్సరంలో పూర్తయినవి రి-కె వైసి చేయించుకోవలెను. పై తెలిపిన జన సురక్ష పథకములకు సంబంధించిన నగదు లబ్ధిదారు ల ఖాతాలో జమ అయిన తరువాత ఇటీవలి కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నందున వారి ఖాతాలకు సంబంధించిన మొబైల్ నెంబర్ కు ఎటువంటి ఓటీపీలు వచ్చిన, ఎవరు కాల్ చేసి ఓటీపీ అడిగినా లింకు పై క్లిక్ చేయమని చెప్పినా చేయవద్దని అందుకు తగిన అవగాహనను లబ్ధిదారులకు కల్పించాలని తెలిపారు. కావున భారత ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు సంబంధించిన పాంప్లెట్స్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.

## టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 01 :** టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ ర్యాలీలో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి టీబీ నివారణకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ టీబీని నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. టీబీని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీకి ఉచిత పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎవరికైనా టీబీ లక్షణాలు ఉంటే వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని, అందుకనుగుణంగా కూటమి ప్రభుత్వ పని చేస్తోందని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులు పాటించాలి



**పొదిలి, పెన్ పవర్, జూలై 1 :** రైతులు ఆధునిక సస్యరక్షణ పద్ధతులను పాటించాలని మండల వ్యవసాయాధికారి దేవి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి చెప్పారు మంగళవారం పొదిలి, శివారు గ్రామమైన కాటూరి వారి పాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శ్రీనివాసులు రెడ్డి ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరి పి, రైతులకు పంటల సాగు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను వివరించారు కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రాలను తీసుకోవాలని ఆయన సూచించారు పంట సాగు పత్రాలు పొందడం వల్ల ప్రభుత్వం నుండి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం పరిశీలించిన అసిస్టెంట్ కలెక్టర్







**తిరుపతి, పెన్ పవర్ జూలై 1 :** చిన్న గొట్టిగల్లు మండలం అసిస్టెంట్ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి చిన్న గొట్టిగల్లు మొదట పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించారు పిల్లల పాఠ్యపుస్తకాలను పరిశీలించారు ఉపాధ్యాయులతో మాట్లాడారు విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ఇక్కడ వసతులు గురించి ఆరా తీశారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు వెళ్లారు అక్కడ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు మెనూ అడిగి తెలుసుకున్నారు మధ్యాహ్నం భోజనం ఎలా ప్రిపేర్ చేస్తున్నారని అడగగా ఏజెన్సీ ద్వారా అందిస్తున్నట్లు హెచ్‌ఎంతెలిపారు. తరగతి గదిలో డిజిటల్ విద్యాబోధన పరిశీలించారు ఎలా విద్య బోధిస్తున్నది అలాగే వృత్తి విద్యా కోర్సులు నిర్వహణ ఏఏ కోర్సులు పై విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నది ఇన్స్ట్రక్టర్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ముచ్చటించారు. భవిష్యత్తులో ఇంజనీర్లు డాక్టర్లు ఎంతమంది అవుతారని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అదే క్యాంపస్‌లో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లి సిబ్బంది హాజరు పట్టీని పరిశీలించారు. కళాశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారు.

ఏ ఏ గ్రూపులో ఉన్నారు అడగ్గా సీఇసి,హెచ్ఇసి , ఎంపీసీ, బైపిసి గ్రూపులు ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. బిల్డింగ్ సమస్య ఉందని అయితే ప్రస్తుతం ఒక దాత ద్వారా కొత్త భవనాలు నిర్మిస్తున్నట్లు తెలియజేశారు విద్యార్థుల సంఖ్య పెంచడానికి ఎలాంటి చర్యలు చేపట్టాలని అడగ్గా హాస్టల్ వసతి కల్పిస్తే కొంత శాతం పెరుగుతుందని సిబ్బంది తెలిపారు. అలాగే చుట్టుపక్కల ప్రైవేటు కళాశాలలు ఎక్కువగా ఉన్నాయని దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు వాటి వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలియజేశారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ వైద్యులతో మాట్లాడి ఇక్కడ అందజేస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి వైద్యులు సకాలంలో స్పందిస్తున్నారా లేదా వైద్యం సరిగా అందిస్తున్నారా మందులు అందుబాటులో ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు ఎక్రే గది కాన్పులగది ఈసీజీ వంటి వాటి గురించి తెలుసుకున్నారు. టాయిలెట్స్ ను పరిశీలించారు. ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు రోజుకు ఓపి కి ఎంత మంది వస్తున్నారు అని అడగ్గా200 మంది వస్తున్నట్లు తెలియ చేశారు. రక్త పరీక్షలు ల్యాబ్ ను ఫార్మసీ గదిని పరిశీలించారు గుండెపోటు సంబంధించిన ఇంజక్షన్ అందుబాటులో ఉన్నదని అడగ్గా ఉందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ఇక్కడ సాయంత్రం అన్ని శాఖల అధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూలై 1 :** జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలి మరియు రోగులకు సంతృప్తి స్థాయిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత వైద్యా అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకం పై జిల్లా డిస్ప్లేనరీ కమిటీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము పేదలకు ఉచితంగా చికిత్స కోసం ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని, జిల్లాలో డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని, వైద్యులు లాభాపేక్షతో కాకుండా సేవ దృక్పథంతో సేవలు అందించాలన్నారు. డా. ఎన్టీఆర్ వైద్య సేవా పథకంలో భాగంగా ఎంపనెల్ చేయబడిన ప్రతి ఆసుపత్రి నిబంధనలు మరియు ట్రస్ట్ సూచించిన విధానాలను కచ్చితంగా పాటించాలి అని అన్నారు. రోగుల నుండి అనధికారకంగా డబ్బులు వసూలు చేసిన వారి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుతుందని తెలిపారు. రక్తపరీక్షలు, సీటీ స్కాన్ లాంటి స్కీమ్‌లో భాగమైన డయాగ్నొస్టిక్ సేవల విషయంలో ఆర్థోపెడిక్ కేసుల్లో రోగులను తప్పుదోవ పట్టించడం, ట్రస్ట్ నిబంధనలకు వ్యతిరేకంగా అదనపు డబ్బులు వసూలు చేయరాదని అన్నారు. రోగుల పట్ల స్నేహపూర్వకంగా ప్రవర్తన మరియు మౌలిక సదుపాయాల కల్పన తో పాటు ఆసుపత్రులలో రోగుల పట్ల గౌరవంగా వ్యవహరించాలి అని అన్నారు. ట్రస్ట్ మార్గదర్శకాల ప్రకారం త్రాగునీరు, భోజనం, ఇతర అవసరమైన సదుపాయాలను కల్పించాలి అని అన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవకు సంబంధించి కొన్ని హాస్పటల్ నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని రోగులు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని అన్నారు. చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన వారికి వారికి ఎన్టీఆర్ వైద్య సేవ కింద వారు జబ్బుకు సంబంధించి కవర్ అవుతుందా లేదా అనేది కచ్చితంగా తెలిపేలా చూడాలని తెలిపారు.

రోగులను ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఖచ్చితంగా ఎన్టీఆర్ వైద్య సేవ పథకం గురించి తెలియజేయాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా కోఆర్డినేటర్ మాట్లాడుతూ.. రోడ్ ట్రాఫిక్ యాక్సిడెంట్ కేసులలో వైద్యం నిరాకరణ-స్కీమ్‌కు అర్హత ఉన్నప్పటికీ వైద్యం నిరాకరిస్తున్న సంఘటనలను పరిష్కరించాల్సిన అవసరం చాలా ఉందని అన్నారు. కియోస్క్ తిరిగి నిర్మాణం-డా. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ప్రమాణాలకు అనుగుణంగా హాస్పిటల్ కియోస్క్‌లను అప్‌గ్రేడ్ చేయడం, సరైన స్థలంలో ఉండేలా చూసుకోవాలి అని అన్నారు. బయోమెట్రిక్ మరియు ఐరిస్ పరికరాల కొనుగోలు, లబ్ధిదారుల సక్రమ గుర్తింపును సులభతరం చేయడానికి మరియు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి అని తెలిపారు. డిశ్చార్జ్ అనంతరం ఔషధాలు మరియు ఫాలోప్ సేవలు ట్రస్ట్ నిబంధనల ప్రకారం డిశ్చార్జ్ అయిన తరువాత కూడా రోగులకు అవసరమైన మందులు, సహాయాన్ని నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, జిల్లా సమన్వయ అధికారి మరియు జిల్లా మేనేజర్ కె. శివకుమార్, మరియు డా. ఎన్టీఆర్ వైద్య సేవా సిబ్బంది పాల్గొన్నారు. మరియు ఆసుపత్రి యాజమాన్యం పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతం చేద్దాం

### శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి



**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జూలై 1 :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి టిడిపి శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని క్లస్టర్ ఇంచార్జిలు,యూనిట్లు ఇన్చార్జిలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలి ఏడాదిలోని తమ హామీలకు కట్టుబడి కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉన్న అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లులు ఎకౌంట్లో ఒక్కో విద్యార్థికి నగదు జమ చేశారని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లతో వృద్ధులు వితంతువులకు నెలకు 4000 రూపాయలు, దివ్యాంగులకు 6000 రూపాయలు, కిడ్నీ కాలేయం, తలసేమియా వ్యాధిగ్రస్తులకు నెలకు 10000 రూపాయలు, పూర్తి వైకల్యం ఉన్నవారికి 15వేల రూపాయలు అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షల మంది లబ్ధిదారులకు పెన్షన్లు ఇస్తున్నారని అన్నారు. తమ ఎలక్షన్ల హామీలలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్ లు ఇస్తున్నారని అన్నారు. యువతకు 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలు త్వరలోనే చేపట్టబోతున్నారని తెలిపారు. పోలీస్ శాఖలో నియామకాలు జరిపారని, పారిశ్రామిక రంగంలో 8.5 లక్షల మంది ఉద్యోగాల కల్పనకు ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం కల్పించబోతున్నారని అన్నారు. రైతు సంక్షేమం కొరకు కేంద్రంతోపాటు రాష్ట్ర నిధులు జోడించి అన్నదాత సుఖీభవ పథకం త్వరలోనే ప్రారంభం అవుతుందని తెలిపారు.అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించి కేవలం ఐదు రూపాయలకే న్యాయమైన భోజనం అందిస్తున్నారని అన్నారు.ఒక్క సంవత్సరంలోనే రాష్ట్రానికి పలు బహుళ జాతి కంపెనీలను తీసుకువచ్చి వేల సంఖ్యలో ఉద్యోగ కల్పన చేశారన్నారు. నియోజకవర్గం లోని ప్రతి గ్రామ, వార్డ్ అధ్యక్షులు మరియు బూత్ కన్వీనర్లు తమ తమ పరిధిలోని బూత్ లకు వెళ్లి పాంప్లెట్లను ప్రతి కుటుంబానికి ఇచ్చి తొలి ఏడాది ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనుల గురించి వివరించాలని సూచించారు. వీటిని ఆయా యూనిట్, క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షించి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామ వార్డుల్లో సంపూర్ణంగా జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. సంబంధిత వార్డు, గ్రామాలలో ప్రతి కుటుంబాన్ని సంప్రదించి వారి ఫోటోలను మై టీడీపీ యాప్‌లో ఇన్స్టాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**- కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి - పెన్ పవర్, జూలై 1 :** నగరపాలక సంస్థ అనుమతులు లేకుండా నగరంలో నిర్మిస్తున్న భవనాలు, నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరం లోని 45 వ వార్డు లోని శివజ్యోతినగర్, ప్రగతి నగర్, అయ్యప్ప కాలని, అంధుల శరణాలయం తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్య, అభివృద్ధి పనులను కార్పొరేటర్ అనీష్ రాయల్, వివిధ శాఖల అధికారులతో కమిషనర్ పరిశీలించారు. శివజ్యోతి నగర్ వద్ద వేసిన కొత్త రోడ్డులో వాహనాలు పార్కింగ్ చేయడం, మద్యం సేవిస్తున్నారని, రోడ్లలో గుంతలు ఎక్కువగా ఉన్నాయి పూడ్చాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల సాయంతో వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న చెత్తను తొలగించాలని అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించి నోటీసులు ఇచ్చి తగు చర్యలు తీసుకోవాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ప్రగతి నగర్, అయ్యప్ప కాలనీల్లో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బైపాస్ రోడ్డులోని ఓరియన్ హెూటల్ నుండి మురుగునీటి కాలువల్లో కలుస్తున్న వ్యర్థాలను అరికట్టి తగు చర్యలు చేపట్టాలని హెల్త్ ఆఫీసర్‌ను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, శిల్ప, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ రవి, ఏసీపీ మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

## భాజాపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్ మాధవ్‌ను సన్మానించిన శ్రీ కాళహస్తి భాజాపా నేతలు



**శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జూలై1 :** భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా పి.వి.ఎన్ మాధవ్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అమరావతి లోని పార్టీ కార్యాలయం నందు భాజాపా రాష్ట్ర మీడియా కార్యదర్శి కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ నేతలు,కార్యకర్తలు కలసి ఆయనను ఘనంగా సన్మానించి శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవారి శేషవస్త్రములతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందించి, ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్ర భాజాపా పగ్గాలను సీనియర్ నేత, బిసీ నాయకులు అయిన పీ.వీ.ఎన్. మాధవ్ కి అప్పగించడం ఎంతో సంతోషకరం అని అన్నారు. ఆరెఎస్ ఎస్,భాజాపా నందు విద్యార్థి దశ నుండి మాధవ్ పనిచేస్తున్నారని,గతంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీగా, శాసనమండలిలో ఫ్లోర్ లీడర్ గా నాడు వైకాపా ప్రజా వ్యతిరేక నిర్ణయాలని ప్రశ్నించడం, ప్రజలకు అండగా ఉన్నారని కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీ సభ్యులు ఎస్వీ రమణ, రాష్ట్ర కిసాన్ మోర్చా సభ్యులు కుప్ప ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడు ఆర్. హరీష్ రెడ్డి, యువమోర్చా పట్టణ అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, ఓబీసీ జిల్లా కార్యదర్శి పెద్దపాలెం రవి ఆచారి, చెందు రాయల్, సురేష్, నాని,బాగిర్తీ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, ప్రేమ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కార్మికులు బిక్షాటన జీతాలు పెంచాలని సిఐటియు డిమాండ్




**మార్కాపురం రూరల్ పెన్ పవర్ జూలై 1 :** మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ విభాగ కార్మికులు తమ సమస్యలపై నాలుగో రోజు కూడా నిరసన కొనసాగిస్తున్నారు. మంగళవారం వారు వినూత్నంగా బిక్షాటన చేస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. జీతాలు పెంచకపోతే బిక్షమెత్తుకొని బతకాల్సిన పరిస్థితి వస్తుంది అంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బిక్షం అడుగుతూ నిరసన చేపట్టారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ప్రస్తుతం వారికి తెరవేలు 13 వేలు మాత్రమే జీతం ఇస్తున్నారని, ఈ జీతంతో మార్కాపురంలో జీవనం కొనసాగించడం అసాధ్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు అద్దె, పిల్లల ఫీజులు, నిత్యావసర ఖర్చులతో జీవితం దివాలా తీయిస్తోంది అంటూ కార్మికులు వాపోయారు.అలాగే, తమ పేర్లు ఆప్కో జాబితాలో ఉండటంతో ప్రభుత్వ పథకాల లబ్ధి నుండి విరమించారని, ఎన్నో సంక్షేమ పథకాలు తమకు అందటం లేదని ఆరోపించారు. పారిశుధ్య కార్మికుల మాదిరిగానే తామూ పనిచేస్తున్నామని, ఇద్దరికీ సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన సిఐటియు ఆధ్వర్యంలో కొనసాగుతోంది. కార్మికులు హెచ్చరిస్తూ జూలై 4వ తారీఖు లోపు వారి సమస్యలు పరిష్కరించకపోతే మార్కాపురం పట్టణానికి మంచినీటి సరఫరా నిలిపివేస్తాం అని స్పష్టం చేశారు.ప్రభుత్వం, మున్సిపాలిటీ అధికారులు ఈ సమస్యపై వెంటనే స్పందించి సరైన చర్యలు తీసుకోవాలని కార్మికులు విజ్ఞప్తి చేశారు.